# NISHTHA

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమగ్ర వికాసం కోసం శిక్షణా కార్యక్రమం.

# 3. కళ ఆధారిత అభ్యసనం

# కళ ఆధారిత అభ్యసనం యొక్క లక్ష్యాలేమిటి?

★ కళలను బోధనా సాధనం గా అర్థం చేసుకోవడం.

★ విద్యార్థుల సమగ్రాభివృద్ధి మీద కళల ప్రభావం అర్థంచేసుకోవడం.

★ సృజనాత్మక వ్యక్తీకరణ మాధ్యమం గా కళలను వినియోగించడం.

# కళ ఆధారిత అభ్యసనం అంటే?

" భాషలను సాంఘిక అధ్యయనాలను,

గణితం వంటి విభిన్న విషయాల పాఠ్యాంశాల బోధనతో-

కళలను సమ్మిళితం చేయడం."

# కళ – కళ ఆధారిత అభ్యసనం మధ్య వ్యత్యాసం ఏమిటి?

**కళ**

**మానసిక ఆనందాన్ని, వికాసాన్ని కల్గించేది.**

**కళ ఆధారిత అభ్యసనం**

**ఇతర విషయాలతో కళలను ఏకీకృతం చేస్తుంది.**

**బోధనాభ్యసన ప్రక్రియల్లో కళలు అంతర్భాగం అవుతాయి.**

# కళావిద్యకు, కళ ఆధారిత అభ్యసనం కు మధ్య తేడాలేమిటి?

## కళావిద్య

ఇంద్రియ అన్వేషణకు తోడ్పడే ప్రక్రియ.

## కళ ఆధారిత అభ్యసనం

వివిధ అంశాల ఆధారంగా అమూర్త భావనలను అన్వేషించి, అవగాహన పరచే  ప్రక్రియ.

# కళలు ఎన్ని రకాలు ?

## కళలు

| దృశ్య కళలు | ప్రదర్శన కళలు |
| --- | --- |
| చిత్రలేఖనం | నృత్యం |
| ఫోటోగ్రఫి | సంగీతం/వాయిద్యం |
| అద్దకం | తోలుబొమ్మలాటలు |
| మట్టితోచేసిననమూనాలు | మూకాభినయం |
| శిల్పం | ఇంద్రజాల ప్రదర్శన |
| హస్త కళలు మొ.వి. | నాటకం/వీధినాటకం మొ.వి. |

## అభ్యసన ప్రక్రియను సమగ్రంగా, అనుభవపూర్వకంగా మార్చటంలో కళల పాత్ర ఏమిటి?

అభ్యాసకులు . . .

పరిశీలించడం, ఆలోచించడం, ఊహించడం , అన్వేషించడం, ప్రయోగీకరించడం, సృష్టించడం, అనుసృజనీకరించడం, వ్యక్తీకరించడం మొ.వి.

….. చేయగలుగుతారు.

# కళ ఆధారిత అభ్యసనాన్ని" అభ్యసనం" గా ఎందుకు భావించాలి?

★విభిన్న ఆలోచనలకు అవకాశం లభిస్తుంది.
★ఊహాశక్తిని, సున్ని తత్వాన్ని పెంపొందిస్తుంది.
★భయ రహితంగా వ్యక్తీకరించే స్వేచ్ఛనిస్తుంది.
★అన్వేషణలు, అనుభవాలు వ్యక్తీకరించే అవకాశం లభిస్తుంది.
★ఆనందకర అభ్యసన వాతావరణాన్ని సృష్టిస్తుంది.
★విభిన్న అభ్యసన అవసరాలను పరిష్కరిస్తుంది.
★పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంచుతుంది.
★అభ్యసన ప్రతిఫలాలను రాబట్టే అవకాశం కల్పిస్తుంది.

# కళ ఆధారిత అభ్యసనం ఎందుకు?

- నైరూప్య భావనను దృశ్యాత్మకం చేయడానికి..
- జ్ఞానావగాహన పెంచడానికి..
- సంపూర్ణ అభ్యసనానికి..
- సృజనాత్మక వ్యక్తీకరణకు..
- ప్రశంసాత్మక విలువలు పెంపొందడానికి..
- కళలను విద్యా ప్రణాళికలో ఉపయోగించడానికి..
- కాల్పనిక శక్తి పెంపొందడానికి..
- బోధనా వ్యూహాల పరిధిని పెంచుకోవడానికి..
- కళాకౌశలాల సాధనకు..

# సమ్మిళిత విద్యలో కళ ఆధారిత అభ్యసనం పాత్ర ఏమిటి?

బాలబాలికలతోపాటుగా..

సామర్థ్యాల సాధనలో వెనుకబడ్డ వారు,

ప్రత్యేకావసరాలు గల పిల్లలు,

సామాజిక బహిష్కరణకు గురైన పిల్లలు,

తల్లిదండ్రులు సంరక్షకులు లేని పిల్లలు,

......పరస్పరం మమేకవడానికి కళ ఆధారిత అభ్యసనం తోడ్పడుతుంది.

# కళ ఆధారిత అభ్యసనంలో అభ్యసన ఫలితాలు...

- ప్రశ్నించడం
- ప్రతిస్పందించడం
- ఇతివృత్తాలను పోల్చడం
- విమర్శనాత్మకంగా ఆలోచించడం
- సృజనాత్మకంగా వ్యక్తీకరించడం
- జీవితంలో అన్వయించడం
- తగినవిధంగా ప్రతిచర్య చూపడం
- స్వీయ మదింపు చేసుకోవడం

**కళ ఆధారిత అభ్యసనానికి వినియోగించుకోగల రూపాలు…**

నాటకీకరణ, మూకాభినయం, నృత్యం, గేయాలాపన, కవితా పఠనం, ఏకపాత్రాభినయం, పోస్టరు, సన్నివేశ అభినయం, కథా కథనం, సంభాషణలు, ధ్వన్యనుకరణలు, ప్రయోగాత్మక పరిశీలనలు, తోలుబొమ్మలాటలు, జానపద కళారూపాలు, లఘుచిత్రం, ఆకృతులు నమూనాలు తయారీ, వీధినాటకం మొదలైనవి.

# కళ ఆధారితఅభ్యసనం - నిర్వహణ – ఉపాధ్యాయుని పాత్ర.

- కళ ఆధారిత అభ్యసనంలో కళను సబ్జెక్టులతో సమ్మిళితం చేయడం
- ఉపాధ్యాయులు ఫెసిలిటేటర్స్ గా ఉండడం
- అర్థవంతమైన సూచనలు అందించడం.
- అవసరమైన వనరులు , పరిస్థితులు కల్పించడం.
- స్వేచ్ఛగా ప్రదర్శించే అవకాశం ఇవ్వడం.
- ప్రదర్శన తర్వాత సాధికార చర్చ నిర్వహించడం.
- సలహాలనందించి క్రోడీకరించడం.
- మదింపు కూడ అభ్యసనం లో అంతర్భాగం అని గుర్తించడం.
- ప్రేరణాత్మకంగా విద్యార్థుల్లో ఉత్సాహం నింపడం.

# కళ ఆధారిత అభ్యసనం - విద్యార్థుల పాత్ర.

- కేటాయించిన కృత్యం పట్ల అవగాహన కల్గి ఉండడం.
- కృత్యం లో ఉత్సాహంగా భాగస్వాములు కావడం.
- కళాత్మకంగా ప్రదర్శించే రూపం ఎంచుకోవడం.
- అవసరమైన సామగ్రి సిద్ధం చేసుకోవడం.
- సృజనాత్మకంగా  ఆలోచించి నిర్దిష్ట అంశాన్ని అభివ్యక్తీకరించడం.
- చర్చించిన అంశాలపై దృష్టి సారించడం.
- స్వీయ మదింపు చేసుకోవడం.

# కళ ఆధారిత అభ్యసనం – నిర్వహణ సోపానాలు

- ఫెసిలిటేటర్ మేధోమథనం కలిగించడం.-(అవగాహన)
- అంశానికి తగ్గ పాత్రలు కేటాయించుకోడం. – (ఎంపిక, సంసిద్ధత)
- అవసరమైన సలహాలతో ప్రేరణ పొందడం.-( ప్రత్యేక దృష్టి)
- సామగ్రి వేదిక సిద్ధం చేసుకోవడం. (సన్నద్ధత)
- రిహార్సల్స్ నిర్వహించుకోవడం – ( సాధన )
- నిర్దిష్ట అంశాన్ని ప్రదర్శించడం.- (ప్రదర్శన)
- ప్రశంస - చర్చ – మెరుగుదలకై సూచనలు.

# కళ ఆధారిత అభ్యసనం ద్వారా....

## అభ్యాసకుల్లో.....

- ఉత్సాహం కలుగుతుంది.
- విషయం పై లోతైన విశ్లేషణ కలుగుతుంది.
- అవగాహన తో కూడిన అన్వయం కలుగుతుంది.
- ప్రయోగాల్లో కృత్యాల్లో చురుగ్గా భాగస్వాములౌతారు.
- అనుభవ పూర్వక జ్ఞాన నిర్మాణం జరుగుతుంది.